


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 05-06-2024 సంపుటి : 06 సంచిక : 263 పేజీలు : 8 వెల : రూ 3-00

# మూడోసారి అధికారం కమలదళానిదే



సీట్లు తగ్గినా.. అధిక్యం దిశలో ఎన్డీయే..!
300 మార్క్ సీట్లలో ఆధిక్యం
పలు రాష్ట్రాల్లో దాదాపు క్లీన్ స్వీప్ దిశగా బీజేపీ
గాంధీనగర్‌లో అమిత్ షా ఘన విజయం
రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో గెలుపు
బీహార్‌లో ఆర్జెడికి కోలుకోలేని దెబ్బ
29 స్థానాల్లో ఎన్‌డిఎ కూటమికి అవకాశాలు
ఒడిశాలో ముగిసిన నవీన్ పట్నాయక్ శకం
బీజేడీ ప్రభుత్వానికి బీజేపీ చెక్
నవీన్ డబుల్ హ్యాట్రిక్ ఆశలకు బ్రేక్
ఫలితాల సరళిలో వెనుకంజలో బీజేడీ



న్యూఢిల్లీ,జూన్4: సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే హ్యాట్రిక్ దిశగా దూసుకెళ్తోంది. 'ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్' నినాదంతో ఎన్నికల బరిలోకి దిగిన ఎన్డీయే.. 300 మార్క్ సీట్లలో ఆధిక్యం ప్రదర్శిస్తోంది. గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాల్లో దాదాపు క్లీన్ స్వీప్ దిశగా సాగుతోంది. యూపీ, మహారాష్ట్ర, వెస్ట్ బెంగాల్ లాంటి పెద్ద రాష్ట్రాల్లో నెక్ టు నెక్ ఫైట్ నడుస్తోంది. దేశం లోనే అత్యధిక లోక్‌సభ స్థానాలున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఇండియా కూటమి హవా కొనసాగుతోంది. అక్కడి 80 స్థానాల్లో మెజారిటీ స్థానాలు కూటమి కైవసం చేసుకోబోతుంది.. ఇప్పటికే 40కి పైగా స్థానాల్లో ఇండియా కూటమి ఆధిక్యం కనబరుస్తోండగా.. బీజేపీ 36 స్థానాల్లో మాత్రమే లీడింగ్ లో ఉంది. గత ఎన్నికల్లో 62 స్థానాలు ఈ రాష్ట్రం లోనే గెలిచిన బీజేపీకి, ఈ సారి ఎదురు గాలి వీస్తోంది. మహారాష్ట్రలో మొత్తం 48 స్థానాలు ఉండగా.. ఎన్డీయే, ఇండియా కూటముల మధ్య టఫ్ ఫైట్ నడుస్తోంది. ఇప్పటి వరకు జరిగిన కౌంటింగ్ లో 26 స్థానాల్లో ఎన్డీయే, 20 స్థానాల్లో ఇండియా కూటమి ఆధిక్యంలో ఉంది. వెస్ట్ బెంగాల్ లోనూ తృణమూల్ కాంగ్రెస్ హవా కనిపిస్తోంది.. గత ఎన్నికల్లో 22 స్థానాలు సాధించిన టీఎంసీ.. ఈ సారి కూడా 22 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. అయితే, 2019 ఎన్నికల్లో 18 స్థానాలు గెలిచిన బీజేపీ మాత్రం 12 స్థానాల్లోనే లీడింగ్ లో ఉంది.. మెజారిటీ స్థానాలు సాధించాల్సిన పెద్ద రాష్ట్రాల్లోనే బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి వ్యతిరేక పవనాలు వీస్తుండటంతో.. భారీ మెజారిటీపై అంచనాలు పెట్టుకున్న ఎన్డీయే 3 వందల స్థానాల దగ్గరే ఆగి పోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి.ఎన్డీఏ కూటమికి తొలి విజయం దక్కింది. గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీచేస్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా గెలుపొందారు. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి సోనాల్ రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మొత్తం పోలైన ఓట్లలో అమిత్ షాకు 5,06,731 ఓట్లు రాగా, రమణ్‌భాయ్‌కి 1,10,219 ఓట్లు పోలయ్యాయి. ఇక బహుజన్ సమాజ్‌వాదీ పార్టీకి చెందిన మహమ్మద్ అనీశ్ దేశాయ్‌కి డిపాజిట్ దక్కలేదు. ఆయనకు 3,244 ఓట్లు మాత్రమే వచ్చాయి.కాగా, కేంద్రంలో ఎన్డీయే మరోసారి ప్రభుత్వ ఏర్పాటు దిశగా కొనసాగుతున్నది. ఇప్పటివరకు 297 చోట్ల ఎన్డీఏ కూటమి ఆధిక్యంలో కొనసాగుతుండగా, ఇండియా బ్లాక్ 225 స్థానాల్లో మెజార్టీలో ఉన్నది. ఇప్పటివరకు ఇరు కూటములు ఒక్కో చోట విజయం సాధించారు. మరో 19 సీట్లలో ఇతరులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు. బీహార్‌లో ఆర్జేడీకి కోలుకోలేని విధంగా ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలోని మొత్తం 40 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో ఎన్డీఏ కూటమి దూసుకుపోతున్నది. సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ 13 సీట్లలో లీడ్‌లో ఉండగా, బీజేపీ 11 చోట్ల, లోక్‌జనశక్తి 5 చోట్ల తిరుగులేని ఆధిక్యంలో దూసుకుపోతున్నాయి. ఇక ఇండియా కూటమిలోని ఆర్జేడీ 4, సీపీఐఎంఎల్ 2, సీపీఐ, కాంగ్రెస్, హెచ్ఏఎంఎస్ ఒక్కో చోట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. ఇతరులు 2 సీట్లలో లీడ్‌లో ఉన్నారు.ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ కుమార్తె మీసా భారతి పాటలీపుత్రలో బీజేపీపై 6,665 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఇక సరన్‌లో పోటీచేస్తున్న లాలూ చిన్న కుమార్తె రోహిణి ఆచార్యపై బీజేపీ అభ్యర్థి 998 ఓట్ల మెజార్టీతో ఉన్నారు. ఈ క్రమంలో దేశ రాజకీయాలు మారుతున్నాయి. ఇప్పుడు అంతా మోడీకి వ్యతిరేకంగా జట్టు కట్టే ఛాన్స్ కోసం చూస్తున్నారు. యూ-టర్న్ రారాజు'గా పేరొందిన బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మరోసారి యూ-టర్న్ తీసుకోబోతున్నారా? సార్వత్రిక ఎన్నికల ముంగిట ఇండియా కూటమిని వీడి ఎన్డీఏలో చేరిన ఆయన.. ఇప్పుడు తిరిగి ఇండియా కూటమిలోకి వెళ్లబోతున్నారా? ప్రస్తుత పరిస్థితుల్ని బట్టి చూస్తే.. ఆ ప్రశ్నకు అవుననే సమాధానాలే రాజకీయ విశ్లేషకుల నుంచి ఎక్కువగా వినిపిస్తున్నాయి. అఫ్‌కోర్స్.. ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్డీఏ మ్యాజిక్ ఫిగర్‌ని దాటేసిన మాట వాస్తవమే. కానీ.. ఇండియా కూటమికి వచ్చిన స్థానాలు మాత్రం ఎవ్వరూ ఊహించనివి. ఎన్నికల ముందు బీజేపీ హవా ఎక్కువగా ఉండటం చూసి.. ఇండియా కూటమికి కనీసం 150 స్థానాలు కూడా రాకపోవచ్చని అందరూ అంచనా వేశారు. ఎగ్జిట్ పోల్స్ కూడా అవే లెక్కలు చెప్పాయి. ఈసారి ఎన్డీఏ 350కి పైగా స్థానాలతో భారీ విజయం సాధిస్తుందని, ఇండియా కూటమి 150 స్థానాల్లోపే (మిగతా 2లో )

# రాష్ట్రంలో కూటమిదే జయకేతనం

టిడిపి కూటమికి అధికారం కట్టబెట్టిన ప్రజలు
వైకాపాకు ప్రతిపక్ష హోదా కూడా కట్టబెట్టని ఓటర్లు
ఓటమి పాలయిన వైకాపా మంత్రులు
రాయలసీమలోనూ సత్తా చాటిన టిడిపి
21 స్థానాల్లో పోటీ చేసి అన్నింటా గెలిచిన జనసేన
పొత్తులతో లాభపడ్డ బిజెపి నేతలు
9న ప్రమాణానికి చంద్రబాబు ఏర్పాట్లు
ప్రభుత్వం ఏర్పాటుపై పవన్ కళ్యాణ్‌తో చర్చలు



అమరావతి,జూన్4 : ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు విస్పష్టమైన తీర్పును ప్రకటించారు. విపక్ష టిడిపికి సంపూర్ణ మెజార్టీ సాధించింది. దీంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు టిడిపి రంగం సిద్దం చేసుకుంటోంది. ఇకపోతే అధికార వైకాపాను ప్రజలు ఈడ్చి అవతల పడేశారు. 175 అసెంబ్లీ సీట్లకు గాను తాజా సమాచారం మేరకు టిడిపి 136 సీట్లను గెల్చుకోబోతున్నది. ఇకపోతే పోటీచేసిన 21 స్థానాల్లో అఖండ విజయం సాధించి జనసేన చరిత్ర సృష్టించింది. బిజెపి 7 సీట్లను గెల్చుకుంది. దీంతో కూటమికి స్పష్టమైన ఆధిక్యం లభించగా వైకాపా పదిసీట్ల వద్దే ఆగిపోయింది. కుప్పంలో చంద్రబాబు, పులివెందులలో జగన్, పిఠాపురంలో పవన్‌కళ్యాణ్, తదితరులు విజయం సాధించారు.టిడిపి ప్రముఖులంతా విజయం సాధించారు.నేరుగా ప్రజలకు డబ్బుల పందేరం చేసి, విజయంపై ధీమాగా ఉన్న జగన్‌ను ప్రజలు ఓటుతో బుద్ది చెప్పారు. అభివృద్ధిని విస్మరించి, అప్పులు చేసి పంచడమే అభివృద్ధి నినాదంగా వెళ్లిన వైకాపాకు గట్టి గుణపాఠం చెప్పారు. ఈ క్రమంలో సిఎం పదవికి జగన్ రాజీనామా చేయగా కొత్త సిఎంగా చంద్రబాబు 9న అమరావతిలోనే ప్రమాణం చేయబోతున్నారు. ప్రభుత్వం ఏర్పాటుపై జనసేనాని పవన్ కళ్యాణ్‌తో కలసి చర్చించనున్నారు. ఎపిలో అవినీతి, అక్రమాలతో పాటు, రాక్షసకాండ సాగించిన వైకాపాను గట్టిగా బుద్ధి చెప్పారు. అధికారానికి పనికిరావని తీర్పు చెప్పారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా టిడిపి కూటమి 25కు 21 స్థానాల్లో విజయం సాధించే దిశగా ఉంది. వైకాపా కేవలం 4 సీట్లకే పరిమితం అయ్యింది. ఈ క్రమంలో గత ఐదేళ్లు సాగించిన అరాచక పాలనకు వైకాపా మూల్యం చెల్లించుకుంది. ఎన్నికల ఫలితాల్లో ఆ పార్టీ దారుణ ఓటమి మూటగట్టుకుంది. కౌంటింగ్ ప్రారంభం నుంచి ఏ దశలోనూ తెదేపా నేతృత్వంలోని కూటమికి కనీస స్థాయి పోటీ ఇవ్వలేకపోయింది. చివరకు ప్రతిపక్ష హోదా కూడా కోల్పోవడం గమనార్హం. ఆ హోదా రావాలంటే 18 మంది ఎమ్మెల్యేలు గెలుపొందాలి. కానీ వైకాపా మాత్రం.. 8-10 సీట్లకే పరిమితమైంది. వార్ వన్ సైడ్' అన్నట్లుగా కూటమి దుమ్ములేపింది. జగన్ నియంతృత్వ పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడుతూ.. కూటమికి ఘన విజయం కట్టబెట్టారు. ఇప్పటికే 117 స్థానాల్లో విజయం సాధించిన కూటమి అభ్యర్థులు.. మరో 17 చోట్ల ఆధిక్యంలో ఉన్నారు. వైకాపా కంటే మెరుగ్గా జనసేన సొంతంగానే 21 స్థానాల్లో గెలుపొందింది. మొదటినుంచి ఫలితాల సరళి చూసి వైకాపాకు ప్రతిపక్ష హోదా అయినా దక్కుతుందా? అని రాజకీయ వర్గాల్లో అనుమానాలు వ్యక్తం కాగా.. చివరకు అదే నిజమైంది. ఇకపోతే ఎన్నికల ఫలితాల్లో టీడీపీ కూటమి అదరగొట్టింది. మొత్తం 13 ఉమ్మడి జిల్లాలకుగానూ 8 జిల్లాల్లో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ ఎనిమిది జిల్లాల్లో 110 సీట్లు ఉండగా.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 110 సీట్లలో విజయం సాధించింది. ఉమ్మడి విశాఖ, ప్రకాశం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలోని మొత్తం 10 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది.

# ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యానికి గురి చేశాయి

ఊహించని విధంగా ఫలితాలు వస్తాయని అనుకోలేదు
ఎవరిని ప్రశ్నించమని, ప్రజల తీర్పును శిరసా వహిస్తాం
ప్రతిపక్షంలో తమకు కొత్తేమి కాదు
రాజకీయ జీవితంలో ఎవరూ చూడని కష్టాలు అనుభవించాం
కూటమి నేతలకు అభినందనలు..
ఏపీలో ఓటమిపై సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు



అమరావతి జూన్ 4 ఏపీలో ఓటమిపై సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం వెలువడ్డ ఫలితాల అనంతరం తాడేపల్లి లోని నివాసంలో సాయంత్రం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యానికి గురి చేశాయి. ఊహించని విధంగా ఫలితాలు వస్తాయని అనుకోలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అవ్వతాతలు, అక్కాచెల్లెమ్మలు, రైతన్నలు చూయించిన ఆప్యాయత, ప్రేమానురాగాలు ఫలితాల్లో ఏమయ్యాయో తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు.చాలి చాలని పెన్షన్ ను పెంచి అవ్వ,తాతల ఇంటి వద్దకే వెళ్లి అందజేశాం. వారి ఆప్యాయత ఏమైందో తెలియదు. అక్క చెల్లెలకు అన్ని రకాలుగా అండగా ఉన్నాం. జీరో వడ్డి, ఆసరా , చేయూ తను అందించాం, కోటి 5 లక్షల మంది అక్క చెల్లెళ్ల ప్రేమాభిమానులు ఏమయ్యాయో తెలియదని అన్నారు. పిల్లల చదువుల కోసం 12 లక్షల తల్లులు అకౌంట్లోకి డబ్బులు జమ చేశారు. 54 లక్షల మంది రైతన్నలకు పెట్టుబడి సహాయం ఇచ్చాం . వీరి ఆప్యాయతా ఏమైందో తెలియదని అన్నారు.కోట్లాది మందికి మంచి చేసినా ఎక్కడ పొరపాటు జరిగిందో ఊహించలేక పోతున్నామని జగన్ తెలిపారు. అందరికీ మంచి జరగాలని ఆరాటపడ్డాం. ప్రజల కోసం మేలు జరుగాలని తాపత్రయపడ్డాం. ఎప్పుడు చూడని విధంగా మార్పులు తీసుకువస్తూ పేదలకు అండగా పనిచేశాం. గొప్ప పనులు చేసినా తరువాత వారి అభిమానం, ఆప్యాయత ఏమైందో తెలియని వివరించారు. ఏం జరిగిందో దేవుడికి తెలుసు. ఓటమి నెపాన్ని ఎవరిని ప్రశ్నించమని, ప్రజల తీర్పును శిరసా వహిస్తామని పేర్కొన్నారు. పేదలకు అండగా ఉంటాం . పేదల పక్షాన అసెంబ్లీ లో ప్రతిపక్షంగా గళం విప్పుతామని స్పష్టం చేశారు.కూటమి నేతలకు అభినందనలు..ఈ సందర్భంగా ఎన్నికల్లో విజయం సాధించిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్, బీజేపీ నాయకులకు అభినందనలు తెలిపారు. ప్రతిపక్షంలో ఉండడం తమకు కొత్తేమి కాదని, రాజకీయ జీవితంలో ఎవరూ చూడని కష్టాలు అనుభవించాం. అంతకన్నా కష్టాలు ఇప్పుడు పెట్టినా కూడా సిద్ధంగా ఉన్నాం. సిద్ధంగా ఎదుర్కొంటామని ఆయన వెల్లడించారు.

# సంపాదకీయం

బుధవారం 05-06-2024

## మోడీ సర్కార్ హ్యాట్రిక్....

పదేళ్ల నుంచి బిజెపి అధికారంలో ఉంది. ఈసారి కూడా అధికారాన్ని దక్కించుకొని హ్యాట్రిక్ సాధించాలని భావించింది. సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే హ్యాట్రిక్ దిశగా దూసుకెళ్తోంది. 'ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్' నినాదంతో ఎన్నికల బరిలోకి దిగిన ఎన్డీయే.. 300 మార్క్ సీట్లలో ఆధిక్యం ప్రదర్శిస్తోంది. గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాల్లో దాదాపు క్లీన్ స్వీప్ దిశగా సాగుతోంది. యూపీ, మహారాష్ట్ర, వెస్ట్ బెంగాల్ లాంటి పెద్ద రాష్ట్రాల్లో నెక్ టు నెక్ ఫైట్ నడుస్తోంది.దేశం లోనే అత్యధిక లోక్‌సభ స్థానాలున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఇండియా కూటమి హవా కొనసాగుతోంది. అక్కడి 80 స్థానాల్లో మెజారిటీ స్థానాలు కూటమి కైవసం చేసుకోబోతుంది.. ఇప్పటికే 40కి పైగా స్థానాల్లో ఇండియా కూటమి ఆధిక్యం కనబరుస్తోండగా.. బీజేపీ 36 స్థానాల్లో మాత్రమే లీడింగ్ లో ఉంది. గత ఎన్నికల్లో 62 స్థానాలు ఈ రాష్ట్రం లోనే గెలిచిన బీజేపీకి, ఈ సారి ఎదురు గాలి వీస్తోంది. మహారాష్ట్రలో మొత్తం 48 స్థానాలు ఉండగా.. ఎన్డీయే, ఇండియా కూటముల మధ్య టఫ్ ఫైట్ నడుస్తోంది. ఇప్పటి వరకు జరిగిన కౌంటింగ్ లో 26 స్థానాల్లో ఎన్డీయే, 20 స్థానాల్లో ఇండియా కూటమి ఆధిక్యంలో ఉంది. వెస్ట్ బెంగాల్ లోనూ తృణమూల్ కాంగ్రెస్ హవా కనిపిస్తోంది.. గత ఎన్నికల్లో 22 స్థానాలు సాధించిన టీఎంసీ.. ఈ సారి కూడా 22 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. అయితే, 2019 ఎన్నికల్లో 18 స్థానాలు గెలిచిన బీజేపీ మాత్రం 12 స్థానాల్లోనే లీడింగ్ లో ఉంది..మెజారిటీ స్థానాలు సాధించాల్సిన పెద్ద రాష్ట్రాల్లోనే బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి వ్యతిరేక పవనాలు వీస్తుండటంతో.. భారీ మెజారిటీపై అంచనాలు పెట్టుకున్న ఎన్డీయే 3 వందల స్థానాల దగ్గరే ఆగి పోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి.మరో వైపు కాంగ్రెస్ ఇండియా కూటమిగా ఏర్పడి.. కచ్చితంగా బిజెపిని ఓడించి, అధికారాన్ని దక్కించుకోవాలని అంచనా వేసింది. అయితే ఎగ్జిట్ పోల్స్ మాత్రం ఎన్డీఏ కూటమి వైపు మొగ్గు చూపించాయి. అయితే వాస్తవ ఫలితాలలో ఆ విషయం ప్రతిబింబించడం లేదు. వార్ వన్ సైడ్ అన్నట్టుగా లేదు.. అలాగని కాంగ్రెస్ కు అధికారం దక్కే పరిస్థితి లేదు. ప్రస్తుతం ట్రెండ్ ప్రకారం చూసుకుంటే.కర్ణాటక రాష్ట్రంలో ఎన్డీఏ 17 స్థానాలలో ముందంజలో ఉంది. కాంగ్రెస్ 11 స్థానాలలో పై చేయి సాధించింది.. లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రజ్వల్ రేవణ్ణ కూడా ముందంజలో ఉన్నాడు.రాజస్థాన్లో 25 పార్లమెంటు స్థానాలు ఉండగా.. గత ఎన్నికల్లో ఇక్కడ అన్ని స్థానాలను ఎన్డీఏ కూటమి గెలుచుకుంది. అయితే ఈసారి ఇక్కడ ఎన్డీఏ 13, కాంగ్రెస్ 11 స్థానాలలో లీడ్ లో కొనసాగుతున్నాయి..ఢిల్లీలో మొత్తం ఏడు పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. ఇప్పటివరకు ఉన్న ట్రెండ్ ప్రకారం ఆరు స్థానాలలో బిజెపి ముందంజలో ఉంది. ఇండియా కూటమి ఒకే ఒక్క స్థానంలో లీడ్ లో కొనసాగుతోంది.దేశంలోనే అత్యధిక పార్లమెంటు స్థానాలు ఉన్న ఉత్తర ప్రదేశ్ లో.. ఎన్డీఏ, ఇండియా కూటమి మధ్య హోరాహోరీ పోరు కొనసాగుతోంది. 80 పార్లమెంటు స్థానాలు ఉన్న ఈ రాష్ట్రంలో.. గత ఎన్నికల్లో బిజెపి 69 స్థానాలు దక్కించుకుంది. కానీ ఈసారి 38 స్థానాలలో బిజెపి, 41 స్థానాలలో ఇండియా కూటమి, ఒకేఒక్క స్థానంలో ఇతరులు లీడ్ లో కొనసాగుతున్నారు.పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కాంగ్రెస్ కూటమి, ఎన్డీఏ మధ్య పోరు రసవత్తరంగా ఉంది.. 42 స్థానాలు ఉన్న ఈ రాష్ట్రంలో ఎన్డీఏ 16, ఇండియా కూటమి 26 స్థానాలలో ఆధిక్యం లో కొనసాగుతున్నాయి. బిజెపి ఈ రాష్ట్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నప్పటికీ.. మమతా బెనర్జీ పై చేయి సాధించారు.ఇక ప్రస్తుత ట్రెండ్స్ ప్రకారం ఎన్డీఏ కూటమి 277 స్థానాలలో లీడ్ లో ఉంది. 13 స్థానాలలో సాధించింది. కాంగ్రెస్ 189 స్థానాలలో ఆధిక్యంలో ఉంది. ఏడుగురు అభ్యర్థులు ఎంపీలుగా విజయం సాధించారు. ఇతరులు 56 స్థానాలలో లీడింగ్ లో ఉన్నారు.4: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లో తీవ్రంగా నష్టపోయిన బీజేపీ అధికారంలో లేని ఒడిశా, ఢిల్లీ, బిహార్‌లో సత్తా చాటుతోంది. ట్రెండ్స్ చూస్తుంటే బిహార్‌లో ఎన్డీఏ కూటమి క్లీన్‌స్వీప్ చేసింది. ఢిల్లీ, మధ్య ప్రదేశ్‌లో బీజేపీ ఒంటరిగా క్లీన్‌స్వీప్ చేస్తోందిబిహార్‌లో 40 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ జేడీయూ 25 స్థానాల్లో, బీజేపీ 15 స్థానాల్లో పోటీ చేశారు. అన్ని స్థానాల్లో ఎన్‌డీఏ ఆధిపత్యం కనబరుస్తోంది.ఇక ఢిల్లీలో ఆప్ అధికారంలో ఉంది. ఇక్కడ ఏడు లోక్‌సభ స్థానాలు ఉండగా ఆరింటిలో ఆప్, ఒక స్థానంలో కాంగ్రెస్ పోటీ చేశాయి. అన్ని స్థానాల్లో బీజేపీ ఆధిక్యం కనబరుస్తోంది. లిక్కర్ స్కామ్ ప్రభావం ఇక్కడి ఎన్నికలపై స్పష్టంగా పడింది.ఇక మధ్యప్రదేశ్‌లో బీజేపీ అధికారంలో ఉంది. అధికారంలో ఉన్న రాష్ట్రాలతో పోలిస్తే మధ్యప్రదేశ్‌లోనే బీజేపీ తన పట్టు నిలుపుకుంది. యూపీ, రాజస్థాన్‌లో బీజేపీ పట్టు సడలింది. మధ్యప్రదేశ్‌లో మాత్రం 25 స్థానాలకు 25 గెలిచేలా ట్రెండ్స్ వస్తున్నాయి.4: దేశంలో అత్యధిక లోక్‌సభ స్థానాలు ఉన్న రాష్ట్రం ఉత్తరప్రదేశ్, 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ మెజారిటీ స్థానాలను బీజేపీ తన ఖాతాలో వేసుకుంది. 2024లో మాత్రం ఇక్కడి ఫలితాలు బీజేపీకి షాక్ ఇస్తున్నాయి. ప్రస్తుత ట్రెండ్స్ చూస్తుంటే? ఇండియా కూటమి ఆధిక్యత కనబరుస్తోంది. 2019లో 80 స్థానాలకు 62 స్థానాలు గెలిచింది. ఎన్డీ కూటమికి చెందిన అప్నాదల్ 2 స్థానాల్లో గెలిచింది. మాయావతి ఒంటరిగా పోటీ చేసి 10 స్థానాలు గెలిచింది. సమాజ్‌వాదీ పార్టీ 5, కాంగ్రెస్ ఒక్క సీటు గెలిచాయి.

## మూడోసారి అధికారం కమలదళానిదే


(మొదటి పేజీ తరువాయి....)



పరిమితం కావొచ్చని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. కానీ.. ఆ అంచనాలకు భిన్నంగా కూటమి దూసుకుపోతోంది. 230 నుంచి 240 స్థానాల్ని కైవసం చేసుకునే అవకాశం కనిపిస్తోంది. అంటే.. మ్యాజిక్ ఫిగర్ అయిన 272కు దరిదాపుల్లో ఆ కూటమి ఉంది. ఇలాంటి తరుణంలో.. నితీశ్ కుమార్ తిరిగి ఇండియా అలయన్స్‌లోకి వస్తే, కూటమి విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరు. కొన్ని రోజుల క్రితమే.. ఆర్జేడీ నేత, మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఒక పెద్ద ప్రకటన చేశారు. తన పార్టీని కాపాడుకోవడం కోసం నితీశ్ కుమార్ ఏమైనా చేస్తారని, అందుకోసం జూన్ 4వ తేదీ తర్వాత ఎంత పెద్ద నిర్ణయమైనా తీసుకోవచ్చని కుండబద్దలు కొట్టారు. అంటే.. ఇండియా కూటమిలోకి ఆయన తిరిగి రావొచ్చని పరోక్ష సంకేతాలు ఇచ్చారు. అసలే ఇండియా కూటమి ఏర్పాటులో నితీశ్ కుమార్ అత్యంత కీలక పాత్ర పోషించారు కాబట్టి.. ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా ఆయన కూటమిలోకి తిరిగొచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఒకవేళ అదే జరిగితే మాత్రం.. ఎన్డీఏకు ఆయన గండి కొట్టినట్టే! అప్పుడు ఇండియా కూటమికే గెలుపవకాశాలు ఉంటాయి. కేవలం నితీశ్ కుమార్ రావడంతో ఇండియా కూటమికి ఆధిక్యం దక్కకపోవచ్చు. కానీ, ఆయన ఇచ్చే ట్విస్ట్‌కి ఇతర ప్రాంతీయ పార్టీలూ ఇండియా కూటమికి మద్దతు ఇవ్వొచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ ఇండియా కూటమి 240 స్థానాల్లో నెగ్గి, అటు జనతాదళ్ (యూ) బిహార్‌లో 13–14 సీట్లు గెలిస్తే.. అప్పుడు ఇండియా కూటమి ఖాతాలోకి 253–254 సీట్లు వచ్చి చేరుతాయి. మరోవైపు.. బీజేపీ మ్యాజిక్ ఫిగర్‌కి అటుఇటుగా స్థానాల్ని కైవసం చేసుకోవచ్చు. కాబట్టి.. ఇండియా కూటమి గెలవాలంటే, ఇతర ప్రాంతీయ పార్టీల మద్దతు కూడబెట్టుకోవాల్సి వస్తుంది. మరి..÷నైల్ రిజల్ట్స్ ఎలా వస్తాయో చూడాలి. ఒడిశా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో అధికార బిజూ జనతాదళ్ పార్టీ ఫలితాల సరళిలో వెనుకంజలో ఉంది. దాదాపు ఓటమి దిశగా పతనం అంచున పయనిస్తోంది. ఇప్పటి వరకు వరుసగా ఐదుసార్లు ఆ రాష్ట్రంలో అధికారాన్ని సొంతం చేసుకున్న బీజూ జనతా దళ్(బీజేడీ) అధినేత నవీన్ పట్నాయక్.. ఈ సారి డబుల్ హ్యాట్రిక్‌పై కన్నేశారు. కానీ నవీన్ పట్నాయక్ ఆశలు ఆవిరయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అధికార బిజూ జనతా దళ్ తర్వాత స్థానంలో ఉంది. ఈ దఫా ఒడిశాలో ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్?కు బీజేపీ నుంచి గట్టి పోటీనే ఎదురైంది. సంబల్ పుర్?లో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఆధిక్యంలో ఉండగా, పూరీ నుంచి సంబిత్ పాత్రా ముందంజలో ఉన్నారు. బిజూ జనతా దళ్ అధినేత నవీన్ పట్నాయక్ కంటాబాంజీ నుంచి ఆధిక్యంలో కొనసాగుతున్నారు.ఒడిశా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అధికార బిజూ జనతాదల్ (బీజేడీ) వెనుకబడింది. నవీన్ పట్నాయక్ ఆరోగ్యంపై బీజేపీ చేసిన వ్యతిరేక ప్రచారం వర్కవుట్ అయినట్లు కనిపిస్తోంది. ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్ ఆరోగ్యం క్షీణించడంపై దర్యాప్తు చేయడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు అప్పట్లో దుమారం రేపాయి. దీనిపై నవీన్ పట్నాయక్ మోదీ వ్యాఖ్యలపై మండిపడ్డారు. కాగా సుదీర్ఘ కాలంగా పవర్‌లో ఉన్న బీజేడీపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చినట్లు కనిపిస్తోంది.మొత్తం 147 సీట్లున్న ఒడిశా అసెంబ్లీలో బీజేపీ 74, బీజేడీ 46 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. ఫలితాల సరళి ప్రకారం బీజేపీ ఆధిక్యం ప్రదర్శిస్తోంది. కాషాయ పార్టీ మేజిక్ ఫిగర్ దాటి అత్యధిక సీట్లలో ముందుండగా బీజేడీ తక్కువ సీట్లలో ఆధిక్యంలో ఉంది. కాంగ్రెస్ 12 సీట్లలో ఇతరులు 3 సీట్లలో ముందంజలో ఉన్నారు. ఒడిశాలో అధికార బీజేడీకి బిగ్ షాక్ తగిలింది. రాష్ట్రంలో తొలిసారి అధికారం దక్కించుకునే దిశగా బీజేపీ పయనిస్తోంది. అత్యధిక అసెంబ్లీ సీట్లలో బీజేపీ ఆధిక్యంలో కొనసాగుతోంది. అధికార బిజూ జనతా దళ్ తర్వాత స్థానంలో ఉంది. ఈ దఫా ఒడిశాలో ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్?కు బీజేపీ నుంచి గట్టి పోటీనే ఎదురైంది. సంబల్ పుర్?లో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఆధిక్యంలో ఉండగా, పూరీ నుంచి సంబిత్ పాత్రా ముందంజలో ఉన్నారు. బిజూ జనతా దళ్ అధినేత నవీన్ పట్నాయక్ కంటాబాంజీ నుంచి ఆధిక్యంలో కొనసాగుతున్నారు.సీఎం నవీన్ పట్నాయక్ కూడా డబుల్ హ్యాట్రిక్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కానీ ఈసారి ఒడిశాపై కన్నేసిన బీజేపీ.. నవీన్ దూకుడుకు బ్రేక్ వేసింది. పట్నాయక్ ప్రభుత్వ ఆధిపత్యాన్ని దెబ్బతీయాలన్న ఉద్దేశంతోనే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒడిశాలో పనిచేశాయి. కాంటబంజి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న నవీక పట్నాయక్ వెనుకంజలో ఉన్నారు.. ఒడిషాలో మొత్తం 147 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా..బీజేపీ అధికారం చేజిక్కించుకునే దిశగా కొనసాగుతోంది.

## తెలంగాణలో అనూహ్య ఫలితాలు..

### చెరో 8 స్థానాల్లో కాంగ్రెస్, బీజేపీ.. రెండో స్థానానికే బీఆర్ఎస్ పరిమితం



హైదరాబాద్, జూన్ 4 తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్–బీజేపీ మధ్య టైట్ ఫైట్ నడిచింది. మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో అనూహ్య ఫలితాలు వచ్చాయి.కాంగ్రెస్– బీజేపీ మధ్య చివరి వరకూ హోరాహోరీ నడిచింది.చెరో 8 స్థానాల్లో పోటాపోటీగా ఉన్నాయి. ఇక ఎప్పటిలాగే మజ్లిస్ కంచుకోటను ఓఎం దక్కించుకుంది. ఇక్కడ ఆశ్చర్యపోయే విషయం ఏంటంటే.. విపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎక్కడా ప్రభావం చూపకపోవడం గులాబీ శ్రేణులను నిరాశలోకి నెట్టేసింది.తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ మొత్తం 8 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. అందులో పెద్దపల్లి, జహీరాబాద్, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, భువనగిరి, నల్గొండ, నాగర్‌కర్నూలులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు లీడ్‌లో ఉన్నారు. ఖమ్మం, నల్లగొండ అభ్యర్థులు భారీ మెజార్టీ దిశగా దూసుకెళ్తున్నారు. పార్లమెంట్ స్థానాల ఫలితాలను చూస్తే కాంగ్రెస్‌కు 40.5%, బీజేపీకి 34.5%, బీఆర్ఎస్‌కు 17.4% ఓట్ల శాతం దక్కినట్లు విశ్లేషకులు అంచనా వేశారు.ఇక తెలంగాణలో కాషాయం పార్టీ గతంలో కన్నా మెరుగైన స్థానాలను సాధించే దిశగా ముందుకెళ్తోంది. 2019లో కేవలం నాలుగు ఎంపీ స్థానాలు గెలుచుకున్న బీజేపీ, ఈసారి 8 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. కరీంనగర్, మల్కాజ్‌గిరి బీజేపీ అభ్యర్థులు భారీ మెజార్టీ దిశగా దూసుకెళున్నారు.తెలంగాణ పార్లమెంట్ స్థానాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ డబుల్ డిజిట్ సాధించాలన్న ప్రయత్నాలను.. మోదీ వేవ్‌తో కమలం పార్టీ దెబ్బకొట్టింది. అనూహ్యంగా సీట్ల సంఖ్యను పెంచుకుంది బీజేపీ. గతంలో కేవలంసికింద్రాబాద్‌లో మాత్రమే గెలిచినబీజేపీ,ఈసారి జంటనగరాలు, రంగారెడ్డిజి ల్లాలో పట్టు నిలుపుకుంది. సికింద్రాబాద్ తోపాటు మల్కాజ్‌గిరి, చేవెళ్ల స్థానాల్లో గెలుపు దిశగా ముందుకెళ్తోంది బీజేపీ.

## ప్రతిపక్ష హోదా కోల్పోయిన వైసీపీ

విజయవాడ, జూన్ 4: ఏపీలో ఎన్నికల ఫలితాలు అధికార వైసిపికి చుక్కలు చూపిస్తున్నాయి. గత ఎన్నికల్లో 151 సీట్లు సాధించి.. సరికొత్త రికార్డు సృష్టించిన.. ఈసారి ఆ ఘనతను కొనసాగించలేకపోయింది.. ఐదేళ్లపాటు పరిపాలించినప్పటికీ.. ఏపీ ప్రజలు ఆ పరిపాలన పట్ల విసుగు చెంది టిడిపి కూటమికి అధికారాన్ని కట్టబెట్టారు. జగన్ పరిపాలనకు చరమగీతం పాడుతూ.. టిడిపి ఆధ్వర్యంలోని కూటమికి ఘన విజయం దిశగా తీర్పు ఇచ్చారు.. ఉదయం కౌంటింగ్ ప్రక్రియ మొదలైన నాటి నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఏ దశలోనూ వైసిపి అభ్యర్థులు కనీసం పోటీ ఇవ్వలేకపోయారు. వాస్తవానికి ఈ ఎన్నికల్లో పోరు హోరాహోరీగా సాగుతుందని అందరూ అంచనా వేశారు. కానీ ఓట్ల లెక్కింపులో ఆ దృశ్యం కనిపించలేదు.. వార్ వన్ సైడ్ అన్నట్టుగా కూటమి అభ్యర్థులు దుమ్ము లేపారు. 175 అసెంబ్లీ స్థానాలు ఉన్న ఏపీలో.. దాదాపు 90 శాతం నియోజకవర్గాలలో అదరగొట్టారు. ఇప్పటివరకు లెక్కించిన అన్ని రౌండ్లలోనూ వైసీపీ అభ్యర్థులు దారుణంగా వెనుకబడ్డారు. ప్రజా తీర్పు స్పష్టంగా కనిపిస్తున్న నేపథ్యంలో.. పలుచోట్ల కౌంటింగ్ కేంద్రాల నుంచి వైసీపీ అభ్యర్థులు ఇంటి ముఖం పడుతున్నారు.. ఇలా ఇంటి ముఖం పట్టిన వారిలో గుడివాడ అభ్యర్థి కొడాలి నాని, గన్నవరం అభ్యర్థి వల్లభనేని వంశీ ఉన్నారుఫలితాల సరళి పూర్తి ఏకపక్షంగా ఉండడంతో.. వైసిపికి కనీసం ప్రతిపక్ష హోదా అయినా దక్కుతుందా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఏపీ అసెంబ్లీ స్థానాల ప్రకారం ప్రతిపక్ష హోదా సాధించాలంటే కనీసం 18 మంది ఎమ్మెల్యేలను వైసిపి గెలుపొందాలి. అయితే ఇప్పటివరకు వెల్లడైన ఫలితాలలో.. 18కి లోపు స్థానాలలో వైసిపి లీడ్ లో కొనసాగుతోంది. వైసిపి కంటే సొంతంగానే జనసేన 20 స్థానాలలో ఆధిక్యంలో ఉంది. జనం తీర్పు స్పష్టంగా కనిపిస్తున్న నేపథ్యంలో వైసీపీకి ప్రతిపక్ష హోదా దక్కుతుందా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ ఇదే ట్రెండ్ కొనసాగితే వైసీపీ 14 స్థానాలకు మాత్రమే పరిమితం అవుతుందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.ఇప్పటికే చాలామంది మంత్రులు ఓటమి బాట పట్టారు. ధర్మాన ప్రసాదరావు నుంచి మొదలు పెడితే అప్పలరాజు వరకు అందరూ ఓటమి అంచులో నిలిచారు. బొత్స సత్యనారాయణ వంటి వారు మొదట్లో కాస్త ముందంజలో ఉన్నప్పటికీ.. ఆ తర్వాత రౌండ్లలో ఆ దూకుడు కొనసాగించలేకపోయారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమే ప్రస్తుతం పులివెందుల అసెంబ్లీ స్థానం నుంచి ముందంజలో ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ 151 స్థానాలకు గెలుచుకోగా.. టిడిపి 23 స్థానాలకు పరిమితమైంది.

## లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై తొలిసారిగా స్పందించిన కేటీఆర్.. ఏమన్నారంటే..?

హైదరాబాద్, జూన్ 4 ,లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పార్టీ స్థాపించి 24 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో అన్ని రకాల ఎత్తుపల్లాలను చూశామన్నారు.అద్భుతమైన విజయాల తోపాటు అనేక ఎదురుదెబ్బలు, ఎదుర్కొన్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే మాకు అతి పెద్ద గౌరవమన్నారు కేటీఆర్.ఒక ప్రాంతీయ పార్టీగా వరుసగా రెండుసార్లు అద్భుతమైన మెజార్టీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని కేటీఆర్ గుర్తు చేశారు. 2014లో 63 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, 2018లో 88 అసెంబ్లీ స్థానాలతో రెండవసారి ప్రభుత్వాన్ని విజయవంతంగా ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం శాసనసభలో 39 సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగుతున్నాం. ప్రజా వక్షాన పోరాడేందుకు అవకాశమిచ్చారన్నారు. ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతామన్నారు కేటీఆర్.ఈరోజు వచ్చిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కచ్చితంగా నిరాశను కలిగించాయన్నారు. అయినా ఎప్పటిలాగే మరింత కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకుంటామన్న విశ్వాసం ఉందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఫీనిక్స్ పక్షి లెక్క తిరిగి పుంజుకుంటామన్నారు.కాగా, తెలంగాణలో ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఉద్యమ పార్టీగా చెప్పుకునే బీఆర్ఎస్ పార్టీ క్రమంగా తమ పట్టును రాష్ట్రంలో కోల్పోతోంది. గత ఎన్నికల్లో బీజేపీ 4 స్థానాలకే పరిమితిమవ్వగా.. ఈ ఎన్నికల్లో ఆ సంఖ్యను డబల్ చేసుకునేలా కనిపిస్తోంది. తాజా ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొంది. రాష్ట్రంలోని మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో బీజేపీకి 8, కాంగ్రెస్ పార్టీకి 8, ఎంఐఎంకు 1 సీటు రానున్నట్లు ఇప్పటివరకు వచ్చిన ఫలితాల బట్టి అర్థం అవుతోంది.




## భారీ విజయంతో కంగనా

సిమ్లా, జూన్ 4ప్రస్తుతం దేశవ్యాప్తంగా 2024 లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. హిమాచల్ ప్రదేశ్ మండి నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా రాజకీయ అరంగేట్రం చేసిన బాలీవుడ్ నటి కంగనా రనౌత్ ఓట్ల లెక్కింపులో ముందజలో ఉన్నారు. ఎన్నికల కమిషన్ తాజా గణాంకాల ప్రకారం.. 70వేల ఓట్లతో కంగనా భారీ ఆధిక్యం సాధించారు. దాంతో 37 ఏళ్ల బాలీవుడ్ స్టార్ భారీ విజయం దిశగా కొనసాగుతున్నారు.ఈ సందర్భంగా కంగనా మీడియాతో మాట్లాడుతూ.. ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి విక్రమాదిత్య సింగ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇప్పుడు మీరే బ్యాగ్‌లు సర్దుకుని బయలుదేరాలని విక్రమాదిత్యను ఆమె ఎద్దేవా చేశారు. మొదటినుంచే బాలీవుడ్ క్వీన్ తన విజయంపై ధీమాగా ఉన్నారు. ఇప్పుడు అన్నట్టుగానే ఈ ఎన్నికల్లో తన విజయాన్ని దాదాపుగా ఖాయం చేసుకున్నారు.ఎన్నికల ప్రచారం సమయంలో ప్రత్యర్థి విక్రమాధిత్య కంగానాను ఉద్దేశించి పలు విమర్శలు చేశారు. ఎన్నికల తర్వాత మండిని వదిలిపెట్టి ముంబైకి బ్యాగ్ సర్దుకునిఆమె బయల్దేరిపోతుందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను కంగనా తీవ్రంగా వ్యతిరేకించారు. "ఒక మహిళ గురించి ఇంత తక్కువ మాట్లాడటం వల్ల కలిగే పరిణామాలను వారు చవిచూడాల్సి వస్తుంది. ఎన్నికల ఫలితాల్లో ఆధిక్యంతో ఈరోజు స్పష్టమవుతోంది. కూతుళ్లకు జరిగిన అవమానాలను మండి పట్టించుకోలేదు"అని రనౌత్ అన్నారు.2014, 2019లో అన్ని లోక్‌సభ స్థానాలను గెలుచుకున్న బీజేపీ.. మూడు ఎన్నికల ర్యాలీల తర్వాత అన్ని పార్లమెంటు స్థానాలను నిలుపుకుంది

## ఎదురుదెబ్బలే పునరాగమనంగా.. తప్పులే పాఠాలుగా..

### ఫలితాలపై రోజా రియాక్షన్



నగరి జూన్ 4;ఏపీలో ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతోంది. ఎన్ని కల ఫలితాల్లో తొలి రౌండ్ నుంచి టీడీపీ-జనసేన కూటమి తన చాటు లోంది. సినీ నటి, నగరి అభ్యర్థి ఆర్కే రోజా సెల్వమణి నగరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వెనుకంజలో కొనసాగుతు న్నారు.రోజాపై నగరి టీడీపీ అభ్య ర్థి గాలి భానుప్రకాశ్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఓటమి దిశ గా పయనిస్తుండటంతో ఫలితా లపై ఆర్కే రోజా ఎక్స్ వేదిక గా తన స్పందనను అందరితో షేర్ చేసుకున్నారు. శక్తివంతమైన వ్యక్తి అంటేభయాలేవిశ్వాసంగా .. ఎదురు దెబ్బలేపునరాగమనంగా.. మన్నింపు లే నిర్ణయాలుగా, తప్పులే పాఠాలుగా నేర్చుకునేవ్యక్తి..అనేసందేశాన్ని జోడి స్తూ.. ఓ చిన్నారి నుంచి రోజా పువ్వు ను స్వీకరిస్తున్న సందర్భంలో తీసిన ఫొటోను షేర్ చేశారు. ఇప్పుడీ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. రాష్ట్రవ్యా ప్తంగా కూటమిలో 135 (టీడీపీ) స్థానాల్లో, జనసేన 20 స్థానాల్లో లీడింగ్‌లో కొనసాగుతోంది. ఇక వైఎస్సార్సీపీ నుంచి పోటీలో ఉన్న మాజీ మంత్రులంతా వెనుకంజలో కొనసాగుతున్నారు.

## రిషికొండపై టీడీపీ జెండా



విశాఖపట్నం,విశాఖ రుషికొం డపై టీడీపీ శ్రేణులు టీడీపీ జెండాను రేవరేవ లాడించారు.జగన్ రెండోసారి అధికా రంలోకి వచ్చాక విశాఖ రాజధానిగా రిషికొండ నుంచే పాలన చేస్తారనే సంకే తాలు ఇచ్చిన వైఎస్సార్సీపీ నేతలు రిషికొండపై నుంచే తన పాలన ఉ ండా లని ఎంతో ముచ్చటపడ్డారు. ఆది నుంచి రిషికొండపై రహస్యంగా కార్య కలపాలను కొనసాగించిన జగన్ సర్కార్ చివరికి హై కోర్టును కూడా తప్పుదారి పట్టించారనే టీడీపీ శ్రేణులు ఆరోపించాయి. రిషికొండపై నిర్మాణాల కోసం వందల కోట్లు ఖర్చు చేశారు. ఉ న్నతాధికారులు సైతం ఈ నిర్మాణా ల్లో అత్యుత్సాహం చూపారని, కోర్టును తప్పదోవ పట్టించారనే ఆరోపణరు కొండ లున్నాయి.అయితే ఎన్నికల ఫలితాలు వైసీపీకి పెద్ద షాకిచ్చా యి.కూటమికి స్పష్టమైన మెజారిటీ రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఋషికొండపై టీడీపీ జెండాను ఎగుర వేశారు.

## కుదేలయిన వైకాపా

అమరావతి ఏపీ ఎన్నికల్లో కూటమి ప్రభంజనం ధాటికి వైసీపీ కుదేలైంది. పలువురు మంత్రులతో పాటు ముఖ్యనేతలు ఓటమి బాటలో ఉ న్నారు. మంత్రుల్లో ధర్మాన ప్రసాద రావు, సీదిరి అప్పలరా జు, బొత్స సత్యనారాయణ, పీడిక రాజన్నదొర, గుడివాడ అమర్నాథ్, దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, కొట్టు సత్యనారాయణ, అంబటి రాంబాబు, ఆదిమూలపు సురేశ్, ఆర్కే రోజా, బుగ్గన రాజేంద్ర నాథ్రెడ్డి, విడదల రజనీ, మేరుగు నాగార్జున, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాకాణి గోవర్ధన్రెడ్డి, ఉష శ్రీచరణ్ తదితరులు వెనుకంజలో కొనసా గుతున్నారు. సీఎం జగన్ సొంత జిల్లాలోనూ కూటమి గట్టి పోటీ ఇస్తోం ది.

# నైరుతి రాకతో వానలే... వానలు



విశాఖపట్టణం, జూన్ 4 ,వాతావరణ శాఖ కూల్ న్యూస్ చెప్పింది. నైరుతి రుతుపవనాలు ఏపీలోకి ఎంటరయినట్లు వెల్లడించింది. దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రాయలసీమలోని కొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు ప్రవేశించాయని, ఇవి రాష్ట్రవ్యాప్తంగా మరింత విస్తరించేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మరోవైపు కోస్తా ఆంధ్ర ప్రదేశ్ ఉ పరిసర ప్రాంతాలపై గల ఉపరితల అవర్తనము ఇప్పుడు పశ్చిమ మధ్య దానిని ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంపై దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్-ఉత్తర తమిళనాడు తీరాలకు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో ఉందినైరుతి రుతుపవనాలు మూడ్రోజుల ముందుగానే ఏపీలోకి ప్రవేశించాయి. రాయలసీమలోకి ఎంటరైన రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఈ ఏడాది మాన్‌సూన్ ఎఫెక్టుతో ఏపీలో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. పలుచోట్ల పిడుగులతో కూడిన వానలు పడే అవకాశమున్నట్టు హెచ్చరిస్తున్నారు. రెండ్రోజులపాటు తేలికపాటి వర్షాలు, ఆ తర్వాత ఐదురోజులు మోస్తరు నుంచి విస్తారంగా వానలు పడతాయని చెప్తున్నారు.నైరుతి రాకతో ఏపీలో పలుజిల్లాలో అకస్మాత్తుగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. విశాఖలో ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. పలుచోట్ల రోడ్లపై చెట్లు కూలడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎన్టీఆర్ జిల్లాలోని జగ్గయ్యపేటలో ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడింది. అనంతపురంలో భారీ వాన పడటంతో పలుచోట్ల విత్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కర్నూలు జిల్లాలోని మంత్రాలయం, కోడుమూరులో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు రుతుపవనాలు విస్తరించడంతో వర్షాలు కురుస్తున్నాయి.మరోవైపు తెలంగాణలోనూ వానలు పడుతున్నాయి. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరి, నేరేడ్‌మెట్, ఉప్పల్, రామంతాపూర్, మేడిపల్లి, బోడుప్పల్ ఏరియాల్లో వాన పడింది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు గంటకు పైగా భారీ వర్షం కురవడంతో హుస్నాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వికారాబాద్ నియోజకవర్గం బంటారం మండలం నాగ్వారం వద్ద వాగులో కారు కొట్టుకుపోయింది. కారులో ఉన్న నలుగురిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.

# మంత్రులంతా ఓటమి పాలు

విజయవాడ, జూన్ 4 : ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో దాదాపు మంత్రులుగా పనిచేసిన వైకాపా అభ్యర్థులంతా ఓటమి దిశగా పయనిస్తున్నారు. ఇప్పటి వరకూ వెలువడిన ఓట్ల లెక్కింపు గణాంకాల్లో ఈ మంత్రులంతా వెనుకంజలో ఉండటం కనిపిస్తోంది.ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి వేవ్ స్పష్టంగా కనిపిస్తోంది. ఎగ్జిట్ పోల్స్ ని మించి కూటమి అభ్యర్థులు లీడ్ లో ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ పంథా కొనసాగితే ఈఎన్నికల్లో గత ఎన్నికల్లో వైకాపా సాధించిన 151 స్థానాల మార్క్ ను కూటమి దాటేసేలా కనిపిస్తోంది. ముఖ్యంగా మంత్రుల ఇలాఖాలో ప్రతికూల ఫలితాలు స్పష్టంగా గోచరిస్తున్నాయి. పులివెందులలో సీఎం జగన్, చీపురు పల్లిలో బొత్స సత్యనారాయణ, పుంగనూరులో పెద్దిరె?డ్డి రామచంద్రారెడ్డి, సర్వేపల్లిలో కాకాణి గోవర్ధన్ రెడ్డి మినహా మంత్రులంతా ఓట్ల లెక్కింపులో భారీగా వెనకబడ్డారు. కాకాణి, బొత్స, పెద్దిరెడ్డి సైతం కొన్ని రౌండ్లలో స్వల్ప తేడాతో వెనకంజ వేయడం కనిపిస్తోంది. రాజమండ్రి రూరల్ నుంచి పోటీ తెదేపా అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి తన సమీప వైకాపా అభ్యర్థి, మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణపై 60 వేట ఓట్ల తేడాతో గెలిచారు. తాడేపల్లి గూడెంలో ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తన సమీప జనసేన అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ కంటే 15 వేల ఓట్ల మేర వె?నకంజలో ఉన్నారు. గోపాలపురం నియోజవర్గంలో హోం మంత్రి తానేటి వనిత సమీప తెదేపా అభ్యర్థి? మద్ది పాటి వెంకటరాజు కంటే 7 వేల ఓట్ల వెనకబడి ఉన్నారు. గాజువాకలో గుడివాడ అమర్ నాథ్ సమీప తెదేపా అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు కంటే 15 వేల ఓట్ల మేర వెనకబడి ఉన్నారు. అనకాపల్లి ఎంపీగా పోటీ చేసిన బుడి ముత్యాల నాయుడు సమీప భాజపా అభ్యర్థి సీఎం రమేష్ కంటే 25 వేల ఓట్ల వెనకబడి ఉన్నారు. పెనమలూరులో జోగి రమేశ్ తన సమీప తెదేపా అభ్యర్థి బోడే ప్రసాద్ కంటే దాదాపు 11 వేల ఓట్ల మేర వెనకబడి ఉన్నారు. తునిలో మంత్రి దాడిశెట్టి రాజా సమీప తెదేపా అభ్యర్థి యనమల దివ్య కంటే 22 వేల ఓట్లు వెనకంజలో ఉన్నారు. అమలాపురంలో మంత్రి పినిపే విశ్వరూప్ సమీప తదేపా అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు కంటే 12వేల ఓట్ల వెనకంజలో ఉన్నారు. డోన్లో మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ తెదేపా అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి కంటే వెయ్యి ఓట్లు వెనకపబడ్డారు. నగరిలో మంత్రి ఆర్ కే రోజా సమీప తెదేపా అభ్యర్థి గాలి భాను ప్రకాశ్ కంటే ఎనిమిది వేల ఓట్లు వెనకబడ్డారు. సత్తెనపల్లిలో మంత్రి అంబటి రాంబాబు సమీప తెదేపా అభ్యర్థి కన్నా లక్ష్మీనారా యణ కంటే 13వేల ఓట్ల వెనకంజలో ఉన్నారు. కొండపిలో ఆదిమూలపు సురేష్ తెదేపా అభ్యర్థి డోలా బాల వీరాంజనేయ స్వామి కంటే రెండు వేల ఓట్ల వెనకంజలో ఉన్నారు. సంతనూతల పాడులో మేరుగు నాగార్జున తన సమీప అభ్యర్థి విజయ్ కుమార్ కంటే 15 వేల ఓట్ల వెనకంజలో ఉన్నారు మంత్రి విడదల రజనీ గుంటూరు వెస్ట్ నియోజకవర్గంలో తన సమీప అభ్యర్థి గల్లా మాధవి కంటూ 5 వేల ఓట్ల వె?నకంజలో ఉన్నారు. శ్రీకాకుళంలో ధర్మాన ప్రసాద్ రావు, పలాసలో సీదిరి అప్పలరాజు, పెనుగొండలో పోటీచేసిన ఉషాశ్రీచరణ్ సైతం వెనకంజలో ఉన్నారు. ఇదిలా ఉంటే వైకాపా ఇలాఖాలో మంత్రి గా పనిచేసి టికెట్ దక్కకపోవడంతో చివర్లో టీడీపీలో చేరి గుంతకల్ టికెట్ పొందిన గుమ్మనూరు జయరాం తన నియోజకవర్గంలో లీడ్ లో కొనసాగుతున్నారు

# టీడీపీ ప్రభంజనంలో కొట్టుకుపోయిన వైసీపీ

తిరుపతి, జూన్ 4, రాయలసీమలోను టిడిపి ప్రభంజనం కొనసాగింది. చివరకు జగన్ అడ్డా కడపలో సైతం మెజారిటీ స్థానాల దిశగా కూటమి ముందుకెళ్తోంది. వైసీపీ ఆవిర్భావం నుంచి రాయలసీమ వెన్నుదన్నుగా నిలుస్తూ వచ్చింది. 2014 ఎన్నికల్లో సైతం ఆ పార్టీదే విజయం. 2019 ఎన్నికల్లో 52 స్థానాలకు గాను 49 స్థానాల్లో వైసిపి విజయం సాధించింది. కుప్పం నుంచి చంద్రబాబు, హిందూపురం నుంచి బాలకృష్ణ, ఉరవకొండ నుంచి పయ్యావుల కేశవ్ మాత్రమే గెలుపొందారు. కానీ ఈసారి సీన్ రివర్స్ అయ్యింది. కూటమి ప్రభంజనానికి రాయలసీమలో ఫ్యాన్ రెక్కలు విడిచింది. కేవలం కడపలోని పులివెందుల, బద్వేలు, రాయచోటిలో మాత్రమే ఆ పార్టీముందంజలో నిలిచింది.రాయలసీమలో చంద్రబాబును ఓడిస్తామని జగన్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ బాధ్యతను సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అప్పగించారు.

# చంద్రబాబు శపథం నెరవేరింది..సీఎంగానే అసెంబ్లీకి



అమరావతి జూన్ 4దేశ రాజకీయాల్లో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు. రాజకీయాల్లో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన లీడర్. ఓ విజన్ ఉన్న నాయకుడు. అభివృద్ధి అజెండాతో ముందుకెళ్లే చంద్రబాబు సీఎం కావాలని ఏపీ ప్రజలు సంకల్పించుకున్నారు. 2014లో 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ.. ప్రజాపాలన అందించడంలో విఫలమైంది. ప్రతిపక్షనేత చంద్రబాబుపై కక్షకట్టింది. ప్రతి అంశంలోనూ చంద్రబాబును ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారు. వైసీపీ అరాచకాలకు వినుగుచెందిన చంద్రబాబు.. తాను సీఎంగానే అసెంబ్లీలో అడుగుపెడతానంటూ శపథం చేశారు. ఈ ఎన్నికల్లో టీడీపీ భారీ విజయం సాధించడంతో చంద్రబాబు శపథం నెరవేరింది. చంద్రబాబు నాయుడు సీఎంగానే అసెంబ్లీకి వస్తానంటూ శపథం చేసిన సమయంలో ఎంతోమంది ఎగతాళి చేశారు. చంద్రబాబు మరోసారి సీఎం అయ్యే అవకాశం లేదంటూ హేళన చేశారు. వాటన్నింటిని టీడీపీ అధినేత పట్టించుకోలేదు. ప్రజలనే నమ్ముకుని.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం టీడీపీని గెలిపించాలని ప్రజలను కోరారు. బాబుపై విశ్వాసం ఉంచిన ప్రజలు భారీ మెజార్టీతో తెలుగుదేశం కూటమిని అధికారంలోకి తీసుకువచ్చారు.జైల్లోపెట్టినా..తనకు సంబంధంలేని కేసుల్లో ఇరికించి చంద్రబాబును జగన్ జైల్లో పెట్టించినా కుంగిపోలేదు. ప్రజలపై విశ్వాసంతో ముందుకెళ్లారు. కేసులకు బెదిరిపోనని.. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనకడుగు వేయలేదు.ఎన్నో ఇబ్బందులు..అసెంబ్లీలో చంద్రబాబు నాయుడిని వైసీపీ నాయకులు ఎన్నో ఇబ్బందులు పెట్టారు. ప్రజాసమస్యలపై చర్చించేందుకు ప్రయత్నించినప్పుడల్లా.. వైసీపీ ఎమ్మెల్యేలు హేళనచేస్తూ మాట్లాడేవాళ్లు. తమకు మెజార్టీ ఉందనే అహంకారంతో వైసీపీ ఎమ్మెల్యేలు ప్రవర్తించారు. సీఎం స్థాయిలో జగన్ ప్రతిపక్షనేతకు తగిన గౌరవం ఇవ్వలేదు. అయినప్పటికీ అన్ని అవమానాలను భరించిన చంద్రబాబు.. 2024లో సీఎంగా అసెంబ్లీలో అడుగుపెడతానంటూ సవాలు విసిరారు. శపథానికి తగినట్లు ఈ ఎన్నికల్లో టీడీపీ కూటమి 150కి పైగా సీట్లలో విజయం సాధించింది

## 25 ఏళ్ల తర్వాత ఉరవకొండ సెంటిమెంట్‌కు బ్రేక్..

### టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ విజయం

అమరావతి జూన్ 4ఏపీ ఎన్నికల ఫలితాలు అనేక రికార్డులును బద్దలు కొట్టింది. ఎన్నో సెంటిమెంట్లను బ్రేక్ చేసింది. తెలుగుదేశం, బీజేపీ గత 40 ఏళ్లలో ఎప్పుడూ గెలవని స్థానాలను ఈ ఎన్నికల్లో గెలుచుకుంది. ప్రధానంగా ఉరవకొండ సెంటిమెంట్‌ను ఈ ఎన్నికలు బ్రేక్ చేశాయి. 1999 నుంచి ఈ నియోజకవర్గంలో ఏ పార్టీ ఎమ్మెల్యే గెలిస్తే ఆ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాదనే సెంటిమెంట్ ఉండేది. 1999 ఎన్నికల్లో ఉరవకొండ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి ఎల్లారెడ్డిగారి శివరామిరెడ్డి గెలవగా.. ఆ ఎన్నికల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ అధికారంలోకి వచ్చింది.2004, 2009 ఎన్నికల్లో ఉరవకొండ ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ గెలవగా గెలుపొందగా ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. 2014లో వైసీపీ అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డి గెలవగా ఆ ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది.

## త్యాగయ్య... పవన్



విజయవాడ, జూన్ 4,ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ పరపతి అమాంతం పెరగనుంది. 'రెండు చోట్ల ఓడిపోయాడు, ఆయనది ఒక పార్టీయేనా, రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థులను నిలబెట్టుకోలేని నాయకుడు, బలానికి తగ్గట్టు సీట్లు తీసుకోలేకపోయారు, పొత్తుల కోసం వెంపర్లాడారు, ప్యాకేజీ నాయకుడు' ఇలా ఒక్కటేమిటి ఎన్నో రకాల అవమానాలను ఎదుర్కొన్నారు పవన్ కళ్యాణ్. కానీ ఈ ఎన్నికల్లో వైసిపి ఓటమిని శాసించడంలో పవన్ ముందుంటారు అనడంలో ఎటువంటి అతి కాదు.గత ఐదు సంవత్సరాలుగా పవన్ ను వైసీపీ శ్రేణులు లైట్ తీసుకున్నాయి. గత ఎన్నికల్లో స్వయంగా గెలవలేకపోయాడు.. వీడేంటి చేస్తాడులే అని సగటు వైసీపీ అభిమాని కూడా పవన్ పై ఒక అభిప్రాయం ఏర్పాటు చేసుకున్నారు. కాస్కో జగన్ పాతాళానికి తొక్కేస్తా అంటూ పవన్ శపథం చేసినప్పుడు వైసీపీ శ్రేణులు అయితే కామెడీగా తీసుకున్నాయి. దానిని ఒక సినిమా డైలాగ్ గా భావించాయి. కానీ వైసీపీ పట్టణానికి నాంది పలికింది పవన్ కళ్యాణ్. తెలుగుదేశం పార్టీకి క్షేత్రస్థాయిలో బలం ఉన్నా.. వైసిపి పై పోరాడడంలో ఆ పార్టీ వెనుకబడింది. చంద్రబాబు గట్టిగానే మాట్లాడినా ప్రజల్లోకి మాత్రం బలంగా వెళ్లలేదు. కానీ పవన్ ఆడిన ప్రతి మాట, ప్రభుత్వంపై విమర్శ, అవినీతి ఆరోపణలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. వారిలో ఆలోచన తెచ్చిపెట్టాయి. పవన్ కు ఉన్న క్లీన్ ఇమేజ్, చరిష్మా కూటమికి అక్కరకు వచ్చింది.టిడిపి,జనసేన,బిజెపి కూటమిని ఒక రూపంలోకి తేవడానికి కూడా పవన్ చేసిన ప్రయత్నం అభినందనీయం. కూటమి కోసం తానే ముందుగా త్యాగం చేశారు. తన బలాన్ని అంచనా వేసుకుని అందుకు తగ్గట్టు నడుచుకున్నారు. గెలుపు సాధ్యం అనుకున్న నియోజకవర్గాల్లోనే తన అభ్యర్థులను పోటీ చేయించారు. అందుకే ఆరా మస్తాన్ సర్వేలో సైతం పవన్ అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని.. జనసేన పోటీ చేసే అన్ని స్థానాల్లో ఆ పార్టీ గెలుపొందే ఛాన్స్ ఉందని చెప్పడం కూడా గమనించాల్సిన విషయం. అసలు పవన్ ను అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వమని.. సీఎం జగన్ నుంచి మంత్రుల వరకు ప్రకటనలు చేశారు. కానీ అదే పవన్ భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిచారు అసెంబ్లీలో అడుగుపెట్టనున్నారు. మరికొందరిని అసెంబ్లీకి తీసుకెళ్లనున్నారు. కూటమికి అధికారం తెచ్చి పెట్టనున్నారు. మొత్తానికైతేపవన్ తనకు ఎదురైన అవమానాలకు బదులు చెప్పనున్నారు. ఎన్నెన్నో అనుమానాలను పటాపంచలు చేయనున్నారు

## రతనాల సీమగా రాయలసీమ

కర్నూలు, జూన్ 4,రాయలసీమ రతనాల సీమ..అంటారు.. ఇప్పుడు నిజంగా రతనాల సీమ మాదిరిగానే మారింది.. సాధారణంగా మట్టిలో రాళ్లు రప్పలు కనిపిస్తుంటాయి.. కానీ.. ఇక్కడ మాత్రం వజ్రాలు కనిపిస్తుంటాయి.. అదికూడా వర్షా కాలంలో మాత్రమే.. సాధారణంగా వర్షం పడితే మట్టి వాసన రావడం సహజం.. కానీ రాయలసీమలో మాత్రం నాలుగు చినుకులు పడితే చాలు మట్టి నుంచి వజ్రాలు బయటపడతాయి. ఇప్పుడు వర్షాకాలం మొదలు కావడంతో వజ్రాల కోసం వేట ప్రారంభించారు. ముఖ్యంగా కర్నూలు ప్రాంత ప్రజలు పనులన్నింటిని వదులుకుని వజ్రాల వేటలో పడ్డారు.. ఏదైనా వజ్రం దొరకకపోతుందా..? తమ పంట పండకపోతుందా..? అదృష్టం కలిసిరాకపోతుందా?? అంటూ తమ పంటపొలాల్లో సెర్చింగ్ ఆపరేషన్ మొదలుపెట్టారు..ఈ క్రమంలోనే కర్నూలు జిల్లా జొన్నగిరిలో కొందరికి బంపర్ ఆఫర్ లెక్క.. మూడు వజ్రాలు లభ్యమయ్యాయి. ఓ వజ్రం 6 లక్షల యాభై వేలు, మరో వజ్రం 2 లక్షల యాభై వేలకు విక్రయించగా.. ఇంకో వజ్రం లక్షా ఇరవై వేలకు ఓ వ్యాపారి కొనుగోలు చేశాడు.. మూడు రోజుల్లో నాలుగు వజ్రాలు దొరకడంతో.. జొన్నగిరికి పెద్ద ఎత్తున వజ్రాల అన్వేషకులు చేరుకుని వేటను కొనసాగిస్తున్నారు.ముఖ్యంగా.. కర్నూలు జిల్లా తుగ్గిలి, జొన్నగిరి, అనంతపురం జిల్లా వజ్రకరూరులో వజ్రాల కోసం వేట కొనసాగిస్తుంటారు. ఈ ప్రాంతాలతో పాటు ఎమ్మిగనూరు, కోసిగిలోని పంటపొలాల్తాలో కూడా వజ్రాలు లభిస్తూ ఉంటాయి. దీంతో వర్షాలు కురుస్తుండటంతో వజ్రపు రాళ్లు బయటపడకపోతాయా..? తమ పంట పండకపోతుందా అంటూ వజ్రాల అన్వేషకులు ఈ ప్రాంతాల్లో సెర్చింగ్ మొదలుపెట్టారు.చిన్న రాయి దొరికినా చాలు తమ జీవితాలు మారిపోతాయనే ఆశతో జనం పెద్ద ఎత్తున సంబంధిత గ్రామాల్లో జల్లెడ పడుతున్నారు. స్థానికంగానేకాకుండా వివిధ రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడికి వజ్రాల వేట కోసం వస్తుండటంతో ఈ ప్రాంతాల్లో సందడి నెలకొంది.

## ఆదినుంచే ముందంజే

ఏలూరు,పలు స్థానాల్లో కూటమి అభ్యర్దులు కౌంటింగ్ ప్రారంభంనుంచే మందంజలో వున్నారు. ఏలూరు అసెంబ్లీ వైసిపి అభ్యర్థి ఆళ్ల నానికి తొలి రౌండులో 4598 ఓట్లు, రెండో రౌండ్లో 3243 ఓట్లు, మూడో రౌండ్లో 3842 ఓట్లు పోలయ్యాయి. అలాగే టిడిపి అభ్యర్థి చంటి కి మొదటి రౌండ్లో 8592 ఓట్లు, రెండో రౌండ్లో 6470 ఓట్లు, మూడో రౌండ్లో 6492 ఓట్లు పోలయ్యాయి. నూజివీడు వైసిపి అభ్యర్థి అప్పారావు కు మొదట రౌండ్లో 5254, రెండో రౌండ్లో 5245, మూడో రౌండ్లో 5283 ఓట్లు, నాలుగో రౌండ్లో 4135 ఓట్లు పోలయ్యాయి. అలాగే టిడిపి అభ్యర్థి పార్థసారథికి మొదటి రౌండ్లో 4858, రెండో రౌండ్లో 5319 ఓట్లు పోలవ్వగా మూడో రౌండ్లో 6142 ఓట్లు, నాలుగో రౌండ్లో 5174 ఓట్లు పోలయ్యాయి. పోలవరం వైసిపి అభ్యర్థి రాజ్యలక్ష్మి కి మొదట రౌండ్లో 6134, రెండో రౌండ్లో 5441 , మూడో రౌండ్లో 4303 ఓట్లు పోలయ్యాయి. అలాగే జనసేన అభ్యర్థి బాలరాజు కు మొదటి రౌండ్లో 5398, రెండో రౌండ్లో 5921 ఓట్లు పోలవ్వగా మూడో రౌండ్లో 4497 ఓట్లు పోలయ్యాయి. చింతలపూడి వైసిపి అభ్యర్థి విజయరాజు కి మొదట రౌండ్లో 4744, రెండో రౌండ్లో 4527, మూడో రౌండ్లో 3681 ఓట్లు, నాలుగో రౌండు 2802, ఐదో రౌండ్లో 3422 ఓట్లు, ఆరో రౌండ్లో 4901 ఓట్లు, ఏడో రౌండ్లో 3885 ఓట్లు పోలయ్యాయి. అలాగే టిడిపి అభ్యర్థి రోషన్ కు మొదటి రౌండ్లో 4520, రెండో రౌండ్లో 6149 ఓట్లు, మూడో రౌండ్లో 7680, నాలుగో రౌండ్లో 7334, ఐదో రౌండ్లో 7151 ఓట్లు, ఆరో రౌండ్లో 5743 ఓట్లు, ఏడో రౌండ్లో 5346 ఓట్లు పోలయ్యాయి.

# పార్లమెంట్ లో అడుగుపెట్టనున్న నంద్యాల తొలి మహిళ

---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 04-1.17 లక్షల భారీ మెజారిటీతో డాక్టర్ . బైరెడ్డి శబరి నంద్యాల ఎంపీ గా విజయంశబరి గెలుపుతో ఆనందోత్సవం లో బైరెడ్డి అనుచరులు భారతదేశ చిత్రపటంలో నంద్యాలకు ప్రత్యేక గుర్తింపుదేశచరిత్రలోనే అత్యున్నత కీలక పదవులు అధిరోహించిన నంద్యాల ఎంపీ లుభారత రాష్ట్రపతిగా నీలం సంజీవరెడ్డి, భారత ప్రధానమంత్రిగా పీవీ నరసింహారావులుభారత రాజ్యాంగంలోనే కీలక పదవులైన రాష్ట్రపతి, ప్రధానమంత్రి పదవులకు పంపి దేశంలోనే ఏకైక లోక్ సభ నియోజకవర్గంగా నంద్యాలకు ప్రత్యేక గుర్తింపు. 1952 వ సంవత్సరంలో నంద్యాల లోక్ సభ నియోజకవర్గం ఏర్పడింది, తదనంతరం కూడా నంద్యాల లోక్ సభ నియోజకవర్గంలో అనేక మార్పులు జరిగాయి. స్వాతంత్ర్యం అనంతరం 1952 లో జరిగిన ఎన్నికల్లో మొదటి పార్లమెంట్ సభ్యులుగా స్వతంత్ర అభ్యర్థి రాయసం శేషగిరిరావు కాంగ్రెస్ అభ్యర్థి సూడా రామిరెడ్డిపై విజయం సాధించారు. అనంతరం పలు కారణాలవల్ల నంద్యాల లోక్ సభ నియోజకవర్గం రద్దయ్యింది. నంద్యాల లోక్ సభ నియోజకవర్గంలోని ప్రాంతాలను కర్నూలు, మార్కాపురం నియోజకవర్గాలలో విలీనం చేశారు. దీంతో జిల్లాలో కర్నూలు, ఆదోని, నంద్యాల, మార్కాపురం లోక్ సభ నియోజకవర్గాలుగా ఏర్పాటు అయ్యాయి. 1957 లో ఎన్నికలు జరిగాయి. ఆదోని నుంచి పెండెకంటి వెంకటసుబ్బయ్య, కర్నూలు నుంచి ఉస్మాన్ అలీఖాన్, మార్కాపురం నుంచి సి. బాలిరెడ్డిలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా విజయం సాధించారు. మళ్ళీ 1962 లో జరిగిన ఎన్నికల్లో కర్నూలు నుంచి యశోదారెడ్డి, ఆదోని నుంచి పెండెకంటి వెంకటసుబ్బయ్యలు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నిక కాగా మార్కాపురం నుండి జి. ఎల్లమంధారెడ్డి కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థిగా విజయం సాధించారు. 1967 వ సంవత్సరం ఎన్నికలు జరిగే నాటికీ తిరిగి నంద్యాల ప్రత్యేక పార్లమెంట్ నియోజకవర్గంగా అవతరించింది. ప్రకాశం జిల్లాలోని గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గాన్ని కలిపి నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంగా ఏర్పాటు చేశారు. 1977 వ సంవత్సరంలో నీలం సంజీవరెడ్డి జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించి ఆంధ్రప్రదేశ్ నుండి ఆ పార్టీకి ఎంపికైన ఏకైక అభ్యర్థిగా పార్లమెంట్ లో నీలం సంజీవరెడ్డి అడుగుపెట్టారు. ఆ తర్వాత నీలం సంజీవరెడ్డి భారత రాష్ట్రపతిగా కూడా ఎన్నుకోబడి ఆ పదవికే వన్నె తెచ్చారు. పెండెకంటి వెంకటసుబ్బయ్య 5 సార్లు నంద్యాల లోక్ సభ నుండి విజయం సాధించి సిల్వర్ జూబ్లీ పార్లమెంటరియన్ గా గుర్తింపు పొందారు, అలాగే కేంద్ర మంత్రిగా, కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రాలకు గవర్నర్ గా, ఎన్నో ఉన్నత పదవులు చేపట్టారు. 1991

## చరిత్ర సృష్టించిన డాక్టర్ . బైరెడ్డి శబరి



లో జరిగిన ఎన్నికల ప్రచారంలో అప్పటి మాజీ ప్రధానమంత్రి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజీవ్ గాంధీ హత్యకు గురయ్యారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ లో మెజారిటీ రావడంతో పీవీ నరసింహారవును కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రిగా చేసింది. అప్పటి నంద్యాల చిట్టింగ్ ఎంపీ గంగుల ప్రతాప్ రెడ్డి తన ఎంపీ పదవికి రాజీనామా చేసి నంద్యాల లోక్ సభ నుంచి పీవీ నరసింహారావును పోటీకి ఆహ్వానించారు. 1991 లో నంద్యాల లోక్ సభకు ఉప ఎన్నిక జరిగింది. తెలుగువారు ప్రధాని హోదాలో పీవీ పోటీ చేస్తుండడంతో టీడీపీ అధినేత, అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు టీడీపీ నుంచి పీవీ పై పోటీ పెట్టలేదు. బిజెపి మాత్రం పీవీ పై పోటీ పెట్టింది. ఆ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బంగారు లక్ష్మణ్ పై 580085 లక్షల భారీ మెజారిటీ సాధించి దేశంలోనే రికార్డ్ సాధించి, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ నమోదు చేసి పీవీ నరసింహారావు నంద్యాల ఎంపీ గా విజయం సాధించారు. తిరిగి 1996లో జరిగిన ఎన్నికలలో పీవీ నరసింహారావు పోటీ చేసి విజయం సాధించినప్పటికీ నంద్యాల ఎంపీ గా రాజీనామా చేశారు. పునర్విభజనకు ముందు నంద్యాల ఎంపీ సెగ్మెంట్ లో కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ, పాణ్యం, నందికొట్కూరు, నంద్యాల, ఆత్మకూరు, గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, పునర్విభజన తర్వాత నంద్యాల ఎంపీ పరిధిలో ఆళ్లగడ్డ, శ్రీశైలం, నందికొట్కూరు, పాణ్యం, నంద్యాల, బనగానపల్లె, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాలు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. 1952 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సూరా రామిరెడ్డి పై స్వతంత్ర అభ్యర్థి రాయసం శేషగిరిరావు 6604 వేల మెజారిటీతో గెలుపొందారు. 1957 (ఆదోని ) బి ఎస్ పి అభ్యర్థి వై జి గౌడ్ పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి. వెంకటసుబ్బయ్య విజయం సాధించారు. 1957 ( మార్కాపురం ) కాంగ్రెస్ అభ్యర్థి సి. బాలిరెడ్డి గెలుపొందారు. 1962 లో (ఆదోని ) ఇండిపెండెంట్ అభ్యర్థి శంకర్ రెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థి పి. వెంకటసుబ్బయ్య గెలిచారు. 1962 లో ( మార్కాపురం ) కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి జి. యల్లమందారెడ్డి విజయం సాధించారు. 1967 లో ఇండిపెండెంట్ అభ్యర్థి ఎల్లారెడ్డి, సిపిఐ నుంచి స్వామిరెడ్డి, కాంగ్రెస్ నుంచి పి. వెంకటసుబ్బయ్య పోటీ చేయగా కాంగ్రెస్ అభ్యర్థి పి వెంకటసుబ్బయ్య గెలుపొందారు. 1971 లో కాంగ్రెస్ (ఎన్ ) అభ్యర్థి గా పోటీచేసిన అంకిరెడ్డిపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి. వెంకటసుబ్బయ్య గెలిచారు. 1977 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి. వెంకటసుబ్బయ్యపై జనతా పార్టీ అభ్యర్థి నీలం సంజీవరెడ్డి 33743 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 1978 లో ఉప ఎన్నికల్లో జనతా పార్టీ అభ్యర్థి గోమాంగో పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి. వెంకటసుబ్బయ్య గెలుపొందారు. 1980 లో కాంగ్రెస్ ( యు ) పార్టీ అభ్యర్థి ఆసిప్పాషా పై కాంగ్రెస్ అభ్యర్థి పి. వెంకటసుబ్బయ్య 41000 వేల మెజారిటీతో గెలుపొందారు. 1984 లో కాంగ్రెస్ అభ్యర్థి పి. వెంకటసుబ్బయ్య పై టీడీపీ అభ్యర్థి మద్దూరు సుబ్బారెడ్డి 50265 ఓట్లతో విజయం సాధించారు. 1989 లో టీడీపీ అభ్యర్థి మద్దూరు సుబ్బారెడ్డి పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొజ్జా వెంకటరెడ్డి 56262 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు. 1991 లో బీజేపీ అభ్యర్థి గా ఎస్ పి వై రెడ్డి, టీడీపీ అభ్యర్థి గా చల్లా రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గంగుల ప్రతాప్ రెడ్డి లు పోటీ చేయగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంగుల ప్రతాప్ రెడ్డి 188765 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 1991 ఉప ఎన్నికల్లో కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి గా మండ్ల సుబ్బారెడ్డి, బీజేపీ అభ్యర్థి గా బంగారు లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పీవీ నరసింహారావు పోటీ చేయగా కాంగ్రెస్ అభ్యర్థి పీవీ నరసింహారావు 580035 భారీ మెజారిటీతో విజయం సాధించారు. 1996 లో ఎన్టీఆర్ టీడీపీ అభ్యర్థి గా బైరెడ్డి శేషశయనారెడ్డి, టీడీపీ అభ్యర్థి గా భూమా నాగిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి గా పీవీ నరసింహారావు లు పోటీ చేయగా కాంగ్రెస్ అభ్యర్థి పీవీ నరసింహారావు 98530 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. 1996 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పీవీ రంగయ్యనాయుడుపై టీడీపీ అభ్యర్థి భూమా నాగిరెడ్డి 440142 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. 1998 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంగుల ప్రతాప్ రెడ్డి పై టీడీపీ అభ్యర్థి భూమా నాగిరెడ్డి 4650 ఓట్లతో గెలుపొందారు. 1999 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంగుల ప్రతాప్ రెడ్డి పై టీడీపీ అభ్యర్థి భూమా నాగిరెడ్డి 72609 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 2004 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా శోభా నాగిరెడ్డి పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్ పి వై రెడ్డి 111679 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2009 లో టీడీపీ అభ్యర్థి ఎన్ ఎమ్ డి ఫరూక్ పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్ పి వై రెడ్డి 90847 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 2014 లో టీడీపీ అభ్యర్థి ఎన్ ఎమ్ డి ఫరూక్ పై వైస్సార్సీపీ అభ్యర్థి ఎస్ పి వై రెడ్డి 105766 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2019 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి మాండ్ర శివానందరెడ్డి పై వైస్సార్సీపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి 250119 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో వైస్సార్సీపీ అభ్యర్థి గా పోచా బ్రహ్మానందరెడ్డి, టీడీపీ అభ్యర్థి గా డాక్టర్ . బైరెడ్డి శబరి పోటీ చేశారు.

## కర్నూలు టీడీపి ఎంఎల్ఏ టీజీ భరత్ గారి గెలుప్పు ప్రభంజనం, కర్నూలు అభివృద్ధి మలుప్పు

.... ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షుడు కె బలరాం పిలుప్పు




కర్నూలు అసెంబ్లీ ఎంఎల్ఏ టీజీ భరత్ గారి గెలుపు,ప్రభంజనం,, కర్నూలు అభివృద్ధికి మలుపు , అని ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షుడు కె బలరాం అన్నారు. కర్నూలు జిల్లా అభివృద్ధి కోసం యువత, మేధావులు, విద్యార్థులు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు,కార్మిక కర్షక లోకం అంతా టీజీ భరత్ గారి గెలుపు కోసం ప్రజలు సంకల్పంతో సంతోషం కలిగించే వార్తను ప్రసారం చేసారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని,తెలుగు దేశం పార్టీకి ప్రజలు , ఉద్యోగులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, మేధావులు, ప్రజా సంఘాలు తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కంకణం కట్టుకుని పని చేసారు అని ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షుడు కె బలరాం అన్నారు. కర్నూలు అసెంబ్లీ ఎంఎల్ఏ టీజీ భరత్ గారిని భారీ మెజారిటీ తో గెలిపించిన కర్నూలు నగర ప్రజలకు ప్రజా పరిరక్షణ సమితి ద్వారా ప్రత్యేక దన్యవాదాలు..రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం చంద్రబాబు గారు స్థానం కల్పించాలని అని ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షుడు కె బలరాం అన్నారు . ప్రజా పరిరక్షణ సమితి గౌరవ అధ్యక్షుడు డాక్టర్ శ్రీ పద్మా నంద యోగి గారు ,సీనియర్ టీడీపి పార్టీ నాయకులు మాధవ నాయుడు గారు పాల్గోన్నారు.

## వార్ వన్ సైడ్ 'టీడీపీకి' పట్టం కట్టిన ప్రజలు

-ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు..
-హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపిన పార్టీ శ్రేణులు..



తుగ్గలి: జూన్ 05.( మహాన్ న్యూస్ )ఐదేళ్ల జగన్ అరాచక పాలనకు ప్రజలు సార్వత్రిక ఎన్నికల సంగ్రామంలో చరమగీతం పాడి టిడిపి కూటమికి పట్టం కట్టడంతో వార్ వన్ సైడుగా మారిందని దీంతో పత్తికొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ శ్యాంబాబు 15వేలకు పైగా అత్యధికమైన భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించడం పట్ల ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాంపల్లి తిరుపాల్ నాయుడు తమ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు సమక్షంలోనే మంగళవారం కర్నూల్ నగరంలోని కౌంటింగ్ కేంద్రం వద్ద హర్షం వ్యక్తం చేస్తూ విక్టరీ సింబల్ చూపిస్తూ అక్కడికక్కడే అందుబాటులో ఉన్న టిడిపి శ్రేణులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ కూడా లేనివిధంగా ఈసారి కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్రంలో టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులు అత్యధికమైన ఎమ్మెల్యే సీట్లు గెలిచి అధికారాన్ని చేపట్టడం చారిత్రకమైన విజయంగా అభివర్ణించారు. అంతేగాక చంద్రబాబు రాష్ట్రానికి సీఎంగా ఉంటే ప్రజలకు జనరంజక పాలన అందించడంతో పాటు రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడతారని కొనియాడారు. అలాగే కేఈ శ్యాంబాబు ఎమ్మెల్యేగా గెలవడంతో పత్తికొండ నియోజకవర్గం సైతం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని కొనియాడారు. అంతేగాక కర్నూల్ పార్లమెంట్ స్థానాన్ని సైతం ఎంపీ పంచలింగాల నాగరాజు కైవసం చేసుకోవడంతో ఇక కర్నూల్ పార్లమెంటు అభివృద్ధి స్థానానికి మరింత బాటలు వేస్తారన్నారు. దీంతో వారందరికీ ఆయన మండల పార్టీ కమిటీ తరఫున తన మనసారా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు రాంపల్లి శీను,ప్రతాప్ యాదవ్, సత్యప్రకాష్,రామచంద్ర, సంఘాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కేంద్రమంత్రి కోట్ల గెలుపై ఎమ్మిగనూరులో సంబరాలు



ఎమ్మిగనూరుమాజీ కేంద్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి డోన్ శాసనసభ్యులుగా గెలుపొందడంతో కోట్ల వర్గీయులు, టిడిపి శ్రేణులు టిడిపి నేతలు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కే. పార్థసారథి రెడ్డి, ఆరవీటి సుధాకర్ శెట్టి, బనవాసి ఆదినారాయణ రెడ్డి, కదిరికోట ఆదెన్న, కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం టిడిపి కురవ సాధికార కమిటీ సభ్యులు అడ్వకేట్ కేటి మల్లికార్జున, ఎమ్మిగనూరు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో సోమప్ప సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాల్లో టిడిపి నాయకులు ఎమ్మిగనూరు మండలం నుండి మల్కాపురం పురుషోత్తమ రెడ్డి,పార్లపల్లి పాపారాయుడు, కడివెల్ల లింగన్న, కే తిమ్మాపురం బీటీ చిన్న హనుమంతు, ఉప్పర వీరేష్, మాసుమాన్ దొడ్డి బోయ శ్రీనివాసులు, గుడికల్ కోలంట్ల నాగరాజు, వెంకటేష్, నందవరం మండలం నుండి ముగతి వీరారెడ్డి,టి. సోమల గూడూరు కమలనాబరెడ్డి, గంగవరం విరుపాక్షి రెడ్డి, రాయచోటి సుధాకర్ రెడ్డి, మారెప్ప, ఎమ్మిగనూరు టౌన్ నుండి మైనార్టీ నాయకులు కేఎండి అబ్దుల్ జబ్బార్, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, రుద్రాక్షల రంగన్న, ఎన్టీఆర్ ఫ్యాన్స్ సప్లయర్స్ బంగారప్ప, అల్వాల ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఎన్డిఏ కూటమి గెలిచిన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు..

పత్తికొండ: జూన్ 05. పత్తికొండ పట్టణం,నందు భారతదేశం ఎన్డీఏ కూటమి గెలిచిన సందర్భంగా. పత్తికొండ బిజెపి నాయకులు కర్నూలు జిల్లా నందు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి గెలిచిన సందర్భంగా అలాగే పత్తికొండ ఎమ్మెల్యే శ్యాం బాబు కూటమి కలుపుకొని, పత్తికొండ బిజెపి నాయకులకు ధన్యవాదములు తెలిపినారు, పత్తికొండ బిజెపి



నాయకులు,దండి మల్లికార్జున,పూనా మల్లీ,న్యాయవాది టీ నాగేష్,రామంజి,గోరంట్ల,సీసీ రంగన్న,పట్టణ బిజెపి నాయకులు ఎస్.రామ్మోహన్,పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190